కరుణించని వరుణుడు.. సాగని ఖరీఫ్‌

- అదును తప్పుతున్న పొలాలు
- వాన కోసం ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలు
- సాగునీరందక పైర్లలో లోపిస్తున్న ఎదుగుదల

పెదవేగి: కన్నూ మిన్నూ ఎ్రరబడితే వర్షిస్తా యనేది నిజమైతే, మెట్టలో కమ్ముకొచ్చే కారు మబ్బులు కుమ్మరిస్తాయనుకోవడం భ్రమే అని రైతన్నలు అంటున్నారు. ఖరీఫ్‌ ప్రారంభమైన నాటి నుంచి ఆకాశాన్ని కారు మబ్బులు ఆక్రమి స్తూనే ఉన్నాయి. అయినా చినుకు జాడ కానరా లేదు. తెల్లారింది మొదలు రైతులు తల పైకెత్తి నింగినే చూస్తున్నారు. ఈ రోజైనా చినుకు పడు తుందనే వారి ఆశ, నిరాశగా మిగులుతోంది. ఖరీఫ్‌ సీజన్‌ ప్రారంభమైనా వరుణుడి జాడ లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలం పనులు ముమ్మరంగా జరగాల్సిన తరు ణంలో వరుణుడు దోబూచులాడుతున్నాడు. వర్షాలు పడకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో ఇప్ప టికే సాగు పనులు చేపట్టలేదు. అడపా దడపా కురుస్తున్న కొద్దిపాటి వర్షం రైతులకు ఏ మాత్రం మేలు చేయడం లేదు. వేసిన వరి పంట మాడు పట్టడంతో రైతుల పరిస్థితి దారుణంగా మారిం ది. విత్తనాలు మొలకెత్తినా సాగు నీరందక పైర్లలో పెరుగుదల లోపిస్తోంది. 15 రోజుల నుం చి కారుమబ్బులు కమ్ముకోవడంతో వర్షం వస్తుం దనే ఆశతో ఎదురుచూస్తున్న రైతులకు నిరాశే మిగులుతుంది. బోరు బావుల కింద అరటి, నిమ్మ, మొక్కజొన్న తదితర కూరగాయలతో పం టలను రైతులు సాగు చేశారు. వర్షాలు కురవక, భూగర్భజలాలు తగ్గి బోరు బావుల్లో నీరు అం తంత మాత్రంగానే వస్తుండడంతో సాగు చేసిన రైతులు దిక్కులు చూస్తున్నారు. మరో కొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే తమ భవిత ప్రశ్నార్థకమేనని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



విత్తనం నాటేందుకు సిద్ధం చేసిన పొలంలో వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతు



వేలు ఖర్చు పెట్టి వేసినా ఉపయోగం లేదని బోరును చూపుతున్న రైతు

వర్షాలొస్తే సాగుకు సిద్ధం



ఖరీఫ్‌ ప్రారంభమైనా వాన జాడ లేదు. దుక్కి దున్ని సాగుకు సిద్ధం చేశా. రెండు వారాల నుంచి ఆకాశం మబ్బులు పడుతుందే తప్ప, చినుకు మాత్రం పడడం లేదు. మరో వారం దాటితే అదును తప్పు తుంది. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి.

– పొన్నూరి శంకర్‌గౌడ్‌, రైతు, పెదవేగి

వర్షాలు రాకుంటే బతికేదెలా?



ఐదు ఎకరాల పొలంలో చాలా కష్టపడి వంకాయలు పండించాను. ఒక్క రూపాయి కూడా నేను తినలేదు. వచ్చింది ఖర్చులకే సరిపోయింది. వర్షాలు లేక ఆ పంట ఎండి పోయేలా ఉంది. బోరు నీరు అందడం లేదు. వర్షాలు రాకుంటే పంట నిలవదు. బతికేదెలా?

– వీరమాచినేని నాగబాబు, రైతు, బాపిరాజుగూడెం

మండలాల వారీగా సాగు వివరాలు ఇలా

మండలం	వేసిన పంట	వేయాల్సిన పంట
ఏలూరు	3115 హెక్టారు	425హెక్టార్లు
దెందులూరు	6694 హెక్టార్లు	3850 హెక్టార్లు
పెదపాడు	6890 హెక్టారు	2600 హెక్టార్లు
పెదవేగి	2905 హెక్టార్లు	1650 హెక్టార్లు

నేడు పీజీఆర్‌ఎస్‌

పెదవేగి: మండల కేంద్రమైన పెదవేగి తహసీల్దార్‌ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్‌ఎస్‌) నిర్వ హిస్తామని తహసీల్దార్‌ భ్రమరాంబ అన్నారు. ఆది వారం ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరిం చేందుకు ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమాన్ని ఈ సోమవారం కూడా నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని ఆమె అన్నారు.

ప్రతిష్ఠామూర్తులకు అభిషేకాలు

దెందులూరు: గోపన్నపాలెం శ్రీకోదండ రామాల యంలో ఆదివారం ప్రతిష్ఠామూర్తుల విగ్రహాలకు భక్తులు అభిషేకాలు, పూజలు చేశారు. సోమవారం ప్రతిష్ఠించనున్న శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, గణేశ సుబ్రమణ్య, శ్రీకృష్ణ, అయ్యప్పస్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవ సందర్భంగా ఆది వారం గోపన్నపాలెంలో ఉదయం ఆలయంలో హోమం ప్రధాన కలశ ఆవాహన నక్షత్ర మండపారా ధన నిర్వహించారు. గోపన్నపాలెంతోపాటు సమీ ప గ్రామాలనుంచి అధికసంఖ్యలో భక్తులు విగ్రహ మూర్తుల అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్‌

పెదవేగి: పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు నలుగురు జూదరులను అరెస్ట్‌ చేశారు. పెదవేగి ఎస్సై కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. పెదవేగి మండలం జానంపేటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై తన సిబ్బం దితో దాడిచేసి, పేకాట ఆడుతున్న నలుగురిని అదు పులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1940 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

జాతీయ రహదారిపై విచ్చలవిడిగా లారీల నిలుపుదల



జాతీయ రహదారిపై నిలుపుదల చేసిన లారీలు

దెందులూరు: జాతీయ రహదారిపై ఆశ్రం హాస్పిటల్‌ నుంచి సీతంపేట వరకు లారీలను విచ్చలవిడిగా నిలుపుదల చేస్తున్నారు. నేషనల్‌ హైవే పక్కన ఉన్న దాబా హోటల్‌, మొబైల్‌ టిఫిన్‌ వ్యాన్ల వద్ద ప్రతి రోజూ ఉదయం, రాత్రి లారీలను నిలుపుదల చేస్తున్నారు. ఈ నేషనల్‌ హైవేపై రోజుకు 50 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు మీద నిలి చిపోయిన వాహనాలు పక్కకు తొలగించడా నికి నేషనల్‌ హైవే మొబైల్‌ టీంలు పెట్రోలింగ్‌ టీంలు ఉన్నప్పటికీ లారీల నిలుపుదల మా త్రం అలాగేఉంటుంది. గతంలో నిలిచిపోయిన లారీలను ఢీకొట్టిన సంఘటనలో మృత్యువాత కు గురైన సంఘటనలు మూడు ఉన్నాయి. పోలీసులు ఈ పరిస్థితిని చక్కదిద్దాలని వాహన దారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం



చర్చికి ఆర్థికసాయం అందజేస్తున్న దాత

దెందులూరు: సాల్వేషన్‌ ఆర్మీ నూతన చర్చి నిర్మాణానికి డేనియల్‌ డి.సాయి (హైదరా బాద్‌) రూ.50 వేలను సాల్వేషన్‌ ఆర్మీ రిటైర్డ్‌ ఆఫీసర్‌ జోషియాకు అందజేశారు. దెందు లూరు కోర్‌ ఆఫీసర్‌ మేజర్‌ రమణయ్య రిటైర్డ్‌ ఆఫీసర్‌ జోషియా దాత డేనియల్‌ డి.సాయి, కుటుంబ సభ్యులను అభినందించారు.

కల్వర్టు నిర్మాణం పూర్తి

ఉంగుటూరు: స్థానిక ఉంగుటూరు తహసీల్దార్‌ కార్యాలయానికి వెళ్లే రహదారిలో కూలిపో యిన కల్వర్టు స్థానంలో కొత్త కల్వర్టును గ్రామ పంచాయతీ నిర్మించింది. ఇందు కోసం గ్రామ పంచాయతీ నిధులు సుమారు రెండు లక్షలు వెచ్చించారు. మే, జూన్‌ నెలల్లో బరువైన కం కర లారీలు ఈ రహదారి వెంబడి తిరగడంతో ఈ కల్వర్టు కూలిపోయింది. ఫలితంగా ప్రజలు నెల రోజులుగా ఇబ్బందులు పడ్డారు. సర్పంచి బండారు సింధు కల్వర్టును యుద్ధ ప్రాతిపది కన నిర్మించారు. నారాయణపురం వంతెన పడి పోవడంతో ఇటుగా తహసీల్దార్‌ కార్యాలయం మీదుగా వాహనాలు తిరగడంతో పంచాయ తీకి ఆర్థికంగా నష్టం వాటిల్లింది.

కోదండ రామాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న గ్రామ పెద్దలు, భక్తులు

భీమడోలు: సూరప్పగూడెంలోని శ్రీకోదండ రామాలయం పునర్నిర్మాణ పనులకు ఆది వారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శుభ ముహూర్తంలో పూజలు చేశారు. పూజారుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ఆప్కాబ్‌ చైర్మన్‌ గన్ని వీరాంజనేయులు, ఉంగు టూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సోదరుడు భీమరాజులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని పూజలు చేశారు. గ్రామంలోని కోదండ రామాలయం శిథిలావ స్థకు చేరడంతో నూతనంగా ఆలయాన్ని నిర్మిం చేందుకు భక్తులు, గ్రామ పెద్దలు ముందుకొ చ్చారు. దీంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామంలోని పెద్ద ఎత్తున దంప తులు పూజల్లో కూర్చున్నారు. గ్రామస్తులు, భక్తులు ఆనందం, ఉత్సాహం వెల్లివిరిశాయి.

అ'పూర్వ' కలయిక



ఉన్నత పాఠశాలలో పాతికేళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

భీమడోలు: పూళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 25 ఏళ్ల క్రితం టెన్త్‌ చదువుకున్న పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఆదివారం ఆత్మీయంగా కలు సుకున్నారు. వారు ఒకరినొకరు ఆప్యాయం గా పలకరించుకుంటూ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారి ఆత్మీయ కలయిక చూపరులను ఆకట్టుకుంది. ఇక్కడ చదువుకొని పలు రంగాల్లో స్థిరపడిన వారు వచ్చి ఆత్మీయ అలింగనం చేసుకున్నారు. ఫ్రెండ్‌షిప్‌ బ్యాండలను కట్టుకున్నారు. వారు గ్రూపు ఫొటోలు దిగి సందడి చేశారు. కేక్‌ కట్‌ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు పాల్గొన్నారు.

అధిక లోడు వాహనాలు.. పొంచి ఉన్న ప్రమాదం



రాట్నాలకుంట-పెదవేగి రోడ్డులో అధిక లోడుతో వెళుతున్న ఊక లారీలు

పెదవేగి: మండలంలో రోజు రోజుకూ అధిక లోడు లారీల బెడదతో ప్రయాణికులు నానా అవస్థలకు గురవుతున్నారు. పెదవేగి మండంలోని ఏ గ్రామం లో చూసినా అధిక లోడు గల కొబ్బరి చిప్పలు, ఊక లోడు లారీలు పెరిగిపోతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే పెదవేగి రోడ్డులో ఈ సమస్య తీవ్రంగా మారింది. మండల కార్యాలయానికి ప్రతి రోజూ ఈ రహదారి గుండా అధికారులు వెళ్లి వస్తుంటారు. కాని అధిక లోడుతో వెళుతున్న ఊక లారీలు, కొబ్బరి డొప్పల లారీల నిర్వాహకులను మాత్రం అధికారులు పట్టించుకోవటం లేదు. నిత్యం ఈ రహదారిపై వేలాది వాహనాలు, ప్రయాణికులు వెళుతుంటారు. ఊక లారీ వెనుక ప్రయాణించే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. గాలికి ఊక లేచి వాహనదారుల కళ్లల్లో పడుతుంద ని, దీని వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఒక్కో సారి ఎదురుగా వచ్చే వాహనాలు ఏం వస్తున్నాయో తెలి యక వాహనదారులు నానా అవస్థలు పడుతు న్నారు. అలాగే అధిక లోడుతో వచ్చే కొబ్బరి డొప్పల లారీలతో ట్రాఫిక్‌ సమస్యలు తలెత్తుతు న్నాయని ఈ సమస్యపై సంబంధిత శాఖ అధికా రులు స్పందించి అధిక లోడుతో వెళుతున్న లారీలను కట్టడి చేయాలని వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం



త్రైత సిద్ధాంత గ్రంథ ధర్మ ప్రచారం చేస్తున్న హిందూ జ్ఞాన వేదిక సభ్యులు

పెదవేగి: దేవుడు ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడని అయనే శ్రీకృష్ణ భగవా నుడని ఆయన్నే దైవంగా గుర్తించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షుడు అరుణ్‌ కుమార్‌ అన్నారు. ఆగస్టు 16న రాబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత ఆది కర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ ఆధ్వర్యంలో పెదవేగి మండలంలోని అంకన్న గూడెంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల హిందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా అరుణ్‌కుమార్‌ శ్రీకృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలన్నారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11 రోజుల పాటు ఊరేగింపు చేసే వారని చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించే వారని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు అరుణ్‌కుమార్‌, కోటేశ్వరరావు, వంశీ, రామాంజనేయులు, శేఖర రావు, నరసింహారావు పాల్గొన్నారు.

సంఘ బలోపేతానికి సమష్టి కృషి



డివిజనల్‌ కమాండర్‌ దంపతులను సత్కరించిన సంఘ పెద్దలు

పెదపాడు: రక్షణ సైన్యం సంఘం గృహ సమితి బలోపేతానికి సమష్టి కృషి అవసరమని రక్షణ సైన్యం ఏలూరు డివిజనల్‌ కమాండర్‌ మేజర్‌ ఏసు రాజ్యం అన్నారు. ఆదివారం డివిజనల్‌ కమాండర్‌ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా పాత ముప్పవరం రక్షణ సైన్యం చర్చికి విచ్చేశారు. స్థానిక కోర్‌ ఆఫీసర్లు మేజర్‌ వీరయ్య, మేరీ కేథరిన్‌ సంఘ స్తులు సంఘ పెద్దలు గృహ సమితి సభ్యులు సండే స్కూల్‌ చిన్నారులు జాతీయ పతాకాలు రక్షణ సైన్య పథకాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా డివిజనల్‌ కమాండర్‌ మాట్లాడుతూ ఆధ్యాత్మిక అభివృద్ధి లక్ష్యంగా సంఘాలు బలోపేతం చేస్తూ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. అనం తరం డివిజనల్‌ కమాండర్‌ దంపతులకు సం ఘస్తులు సంఘ పెద్దలు సత్కరించారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం



గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

భీమడోలు: పుస్తక పఠనం చేయడం ద్వారానే విజ్ఞానం సంపాదించుకోవచ్చని పలువురు వక్తలు అన్నారు. ఒక పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్‌ అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో ఆది వారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగం గా విద్యార్థులకు జీకే, కరెంట్‌ ఎఫైర్స్‌, బుక్‌ షో కార్యక్రమాలను నిర్వహించారు. జనరల్‌ నాలెడ్జ్‌కు సంబంధించిన అంశాలను చిన్నారులకు అర్థ మయ్యే రీతిలో అవగాహన కల్పించారు. భీమ డోలు గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో మండే సుధాకర్‌ విద్యార్థులకు పలు విషయా లపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో రిటైర్డ్‌ ఏఎస్సై షరీఫ్‌, గ్రంథ పాలకులు కె.శ్రీనివాస్‌, డీఎస్‌బీ అమర్‌నాథ్‌, బంగారు పాప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీ బలోపేతానికి కృషి చేయాలి



ఏలూరులో వైఎస్సార్‌సీపీ కామవరపుకోట మండలం గ్రామస్థాయి పరిశీలకులతో మాట్లాడుతున్న విజయరాజు

కామవరపుకోట: గ్రామ స్థాయి నుంచి వైఎస్సార్‌ సీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్‌ కంభం విజయరాజు అన్నారు. ఆదివారం ఏలూరులో తన స్వగృహంలో కామవరపు కోట మండలానికి చెందిన నూతనంగా నియమితు లైన గ్రామ స్థాయి పరిశీలకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లా డుతూ గ్రామ కమిటీల ఎంపిక కోసం చేయాల్సిన కార్యాచరణ, వాటి అనుబంధ సంఘాల నియమాకం పై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీల నియమాకం త్వరతగతిన పూర్తి చేయాలని పరిశీలకులకు తెలియజేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంపై ప్రజలో పూర్తి వ్యతిరేకత కనపడుతుందని, రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, ధైర్యంతో పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కామ వరపుకోట మండల కన్వీనర్‌ రాయంకుల సత్యనారా యణ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కీసర సరితా భాస్కర్‌ రెడ్డి, జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు కె.రామకృష్ణ, వైస్‌ ఎంపీపీలు తమ్మిశెట్టి గిరిజా, కని కెళ్ల రత్నకుమారి, ఎంపీటీసీలు కనుమూరి అంజిరెడ్డి, బొల్లు వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

సొసైటీ ప్రత్యేకాధికారి పదవీ కాలం పొడిగింపు

దెందులూరు: మండలంలోని గాలాయగూడెం కో–ఆపరేటివ్‌ సొసైటీ ప్రత్యేక అధికారి పదవీ కాలా న్ని మరో 6 నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. ప్రస్తుతం ఉన్న ప్రత్యేక అధికారి ఇన్‌చార్జి ఉద్యోగ బాధ్యతలు జూలై 31 నాటికి ముగియడంతో పాటు త్రీమెన్‌ కమిటీ నియామకం జరగకపోవడంతో ప్రభుత్వం ఇన్‌చార్జి బాధ్యతలను పొడిగించింది. ఈ మేరకు గాలాయగూడెం కో–ఆపరేటివ్‌ సొసైటీ కార్యాలయానికి లికితపూర్వక ఆదేశాలు అందాయి.

రేపు విజయదుర్గమ్మ ఆలయంలో చండీ హోమం

జంగారెడ్డిగూడెం: స్థానిక విజయదుర్గమ్మ ఆలయం లో ఈ నెల 5వ తేదీన చండీహోమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అమ్మవారి జన్మన క్షత్రమైన మూలానక్షత్రం పురస్కరించుకుని మంగ ళవారం సాయంత్రం 4 గంటల నుంచి చండీహోమ కార్యక్రమం, అన్నసమారాధన జరుగుతుందన్నా రు. ఈ చండీ హోమంలో నలుగురు దంపతులు మాత్రమే ఉభయదారులుగా పాల్గొనుటకు అవ కాశం ఉందని, ఆసక్తి ఉన్న భక్తులు ముందుగా ఆలయ కమిటీ వారిని సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

మదనగోపాలునికి తులసీ దళారాధన

కొయ్యలగూడెం: స్థానిక టెంపుల్స్‌ సెంటర్‌లోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహిం చారు. శ్రావణమాసం పురస్కరించుకొని మూలవి రాట్‌ విగ్రహానికి తులసీదళారాధన అర్చకులు గుడి పూడి శేషాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. ఈ నెల 5వ తేదీన ఏకాదశి సందర్భంగా ఉదయం ఆరు గంటలకు స్వామివారికి పంచామృత అభిషే కాలు నిర్వహిస్తున్నట్లు ఈవో టి.లక్ష్మి తెలిపారు. అనంతరం భగవద్గీత పద్దెనిమిది అధ్యాయముల పారాయణం నిర్వహిస్తారని, భక్తులు పారాయణం లో పాల్గొనాల్సిందిగా కోరారు.

లక్కవరం శివాలయాన్ని పరిశీలించిన అధికారులు

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది దేవాల యానికి దత్తత దేవాలయమైన లక్కవరం శివాల యాన్ని ఆదివారం మద్ది ఈవో ఆర్‌వీ చందన, ఎం డోమెంట్‌ డీఈ శ్రీనివాస్‌, పారిజాతగిరి ఈవో కల గర శ్రీనివాస్‌ తదితరులు పరిశీలించారు. శివా లయ పునర్నిర్మాణానికి దేవాదాయశాఖ సీజీఎఫ్‌ నిధుల నుంచి రూ.1.50 కోట్లు మంజూర య్యాయి. దీనికి మ్యాచింగ్‌ గ్రాంటుగా గ్రామ స్తులు రూ.50 లక్షలు జమ చేశారు. దీంతో ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరలో చేపట్టను న్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే పట్టణం లోని బుట్టాయగూడెం రోడ్‌లో ఉన్న రామాలయా నికి చెందిన కాలక్షేప కళ్యాణమండపాన్ని కూడా పరిశీలించారు. దానిని వ్యాపార వర్గాలకు గోడౌ న్‌గా లీజుకు ఇచ్చేందుకు ఆలోచిస్తున్నట్లు అధికా రులు తెలిపారు.

వైభవంగా వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన వారాహి అమ్మవారి విగ్రహం

జంగారెడ్డిగూడెం: పట్టణం లోని రెండో వార్డులో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో ఉప ఆలయంగా వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం అంగ రంగ వైభవంగా నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు కూరెళ్ల రాంబాబు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, యం త్ర ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, హోమం వంటి కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు ప్రారంభించారు. పట్టణంలో వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం శుభ పరిణామమని అన్నారు. షణ్ముఖ వారాహి భక్త బృందం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త శ్రీ వీరంపాలెం బాల త్రిపుర సుందరి పీఠాధిపతి ప్రతినిధి ఈమని శశి కుమార్‌ మాట్లాడుతూ స్వచ్ఛమైన కోరికలు కోరుకుంటే అమ్మవారు కటాక్షిస్తారని అన్నారు.

60 శాతం నాట్లు పూర్తి



వరి నాట్లు వేస్తున్న కూలీలు

దెందులూరు: మండలంలో ప్రస్తుతం 14 వేల ఎక రాలకు గాను అరవై శాతం నాట్లు పూర్తయ్యాయని దెందులూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్‌.శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం కొవ్వలి, ఉండ్రాజవరం, పోతునూరు, గ్రామాల్లో వరి నాట్లను సాగు చేస్తున్న పొలాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. నారు కలుపు మందు ఇతర అవసరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మరో పది రోజు ల్లోపు నూరుశాతం నాట్లు పూర్తవుతాయని వివరించారు. రైతులు నారు కలుపు మందు సాగు ఇతర వివరాలకు వ్యవసాయ శాఖ గ్రామ మండల స్థాయి ఉద్యోగులను సం ప్రదించాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకోవాలని అధిక దిగుబడుల కోసం భూసారానికి నష్టం జరిగేలా నిబంధనలకు విరుద్ధంగా భూమికి నష్టం జరిగే వాటిని వాడొద్దని సూచించారు.

పైలెట్‌ ప్రాజెక్టు గ్రామాల్లో సరిహద్దుల నిర్ధారణ



రీసర్వే పనుల్లో డిప్యూటీ తహసీల్దార్‌ రవిచంద్ర

దెందులూరు: జిల్లా కలెక్టర్‌ ఆదేశాల మేరకు మం డలంలో పైలెట్‌ ప్రాజెక్టు గ్రామాలు రామారావు గూడెం, ముప్పవరం గ్రామ పంచాయతీలో తహసీ ల్దార్‌ బి.సుమతి పర్యవేక్షణలో సరిహద్దుల నిర్ధారణ పూర్తయిందని దెందులూరు మండల రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌ రవిచంద్ర అన్నారు. ఆది వారం దెందులూరు తహసీల్దార్‌ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రామారావుగూడెం గ్రామం లో 605 ఎకరాల్లో ముప్పవరం పంచాయతీలో 340 ఎకరాల్లో సరిహద్దుల నిర్ధారణ చేశామన్నారు. తహ సీల్దార్‌ కార్యాలయంలో రెండు గ్రామాల్లో సరిహ ద్దుల నిర్ధారణకు సంబంధించి వీఆర్‌ఓ లాగిన్‌లో పూర్తి వివరాలు ఆన్‌లైన్‌ ప్రక్రియను ప్రారంభించా మన్నారు. మండల సర్వేయర్‌ రమణారావు అన్ని గ్రామాల సర్వేలు వీఆర్‌ఓలు వీఆర్‌ఏలు సహాయ సహకారాలతో ఆన్‌లైన్‌ ప్రక్రియ నిర్వహిస్తున్నామని డిప్యూటీ తహసీల్దార్‌ అన్నారు.

స్నేహితుల అనుబంధం వెలకట్టలేనిది



లైబ్రరీలో ఫ్రెండ్‌ షిప్‌ బ్యాండ్లను కట్టుకుంటున్న చిన్నారులు

భీమడోలు: స్నేహితుల అనుబంధం వెలకట్టలే నిదని పలువురు వక్తలు అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహిం చారు. ప్రతి ఏటా ఆగస్టు తొలి ఆదివారం వచ్చే ఈ రోజును స్నేహితుల దినోత్సవంగా జరుపుకోవడం అనవాయితీగా వస్తుంది. స్నేహితుల మధ్య బం ధాన్ని తెలుపుకుంటూ పిల్లలు, యువత, పెద్దలు ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఒకరినొకరు తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొని ఫ్రెం డ్‌షిప్‌ బ్యాండ్లను కట్టుకున్నారు. సామాజిక మాధ్య మాల్లో స్నేహితుల కోసం సందేశాలు, స్టేటస్‌లు పోస్ట్‌ చేయడం, ఫొటోలను షేర్‌ చేసుకున్నారు. భీమడోలులోని 2000–2001 టెన్త్‌ బ్యాచ్‌ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల వద్దకు చేరుకొని స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కేక్‌ కట్‌ చేశారు. వారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జీవితంలో నిజమైన తోడుగా స్నేహితులే ఉంటారని, కృతజ్ఞతలు చెప్పుకోవ డానికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. భీమ డోలు శాఖా గ్రంథాలయాల్లో బాల బాలికలు ఫ్రెం డ్‌షిప్‌ బాండ్లను కట్టుకొని సందడి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బుట్టాయగూడెం: ఆటో ఢీకొని మోటార్‌సైకిల్‌పై వెళుతున్న భార్యభర్తలు గాయపడిన ఘటన కంద్రిక గూడెం సాయిబాబాగుడి సమీపంలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొరమామిడి సమీపంలోని నిర్వాసిత గ్రామం సరు గుడుకు చెందిన ఇరపా పెంటయ్య, భార్య కుమారి రాజానగరంలో చదువుతున్న తమ కుమార్తెను చూసేందుకు ఆదివారం ద్విచక్ర వాహనంపై వెళు తున్నారు. కంద్రికగూడెం సాయిబాబా గుడి సమీ పంలోకి వచ్చేసరికి కన్నాపురం నుంచి ఎదురుగా వస్తున్న లారీని తప్పించే ప్రయత్నంలో వారి వాహ నాన్ని ఆటో ఢీకొట్టడంతో పెంటయ్యకు తీవ్ర గాయాలు కాగా, అతని భార్య కుమారికి స్వల్పగా యాలయ్యాయి. క్షతగాత్రులను ఢీ కొట్టిన ఆటో లోనే స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకువ చ్చారు. ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పెంటయ్య కుడికాలుకు అయిన గాయానికి 16 కుట్లు వేసినట్లు వైద్యులు తెలిపారు.